# నినుధ్యానించెద నోయమ్మా

*రాగం: దేశ్* *తాళం: ఆది*

*పల్లవి :* నినుధ్యానించెద నోయమ్మా
నను కాపాడుము మాయమ్మా

*చరణం:*

1. నీ పదములు కెందామరలై
నా యెద కొలనున విచ్చినవి
నీ పదనఖరుచి వెన్నెలలై
హృదయాంబరమున పర్వినది
నా-హృదయాంబరమున పర్వినది

2. నీ చిరునవ్వులు మల్లియలై
నా యెదతోటను రాలినవి
నీ కనుచూపులు దివ్వియలై
హృదయ గృహమ్మున వెల్గినవి
నా-హృదయగృహమ్మున వెల్గినవి

3. నీ జ్యోతిస్సులు వెల్లువలై
ఆహా! నను ముంచెత్తినవి
నీ భావనలే శ్రీసచ్చిదా
నందములై పురివిప్పినవి